విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 13, ఏప్రిల్ 2024 — 8 పేజీలు

మానవ జీవితానికి గురువే దారి దీపం

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : తల్లిదండ్రుల తర్వాత మానవుని జీవితాన్ని అజ్ఞానాంధకారం నుండి వెలుగు వైపు నడిపించడానికి గురువు దారి దీపం లా సహాయపడతాడని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో శుక్రవారం ఉదయం మోతుకూరు పుల్లయ్య రచించిన తరుణోపా యం పుస్తకావి ష్కరణ జరిగింది. కార్యక్రమా నికి అధ్యక్షు లుగా వ్యవహరించిన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పుల్లయ్య తన గ్రంథం లో తల్లిదండ్రుల గొప్పదనం, గురువుల ప్రాధాన్యం, ఉత్తమ జీవితానికి కావలసిన విధి విధానాలు తదితర అంశాలను ఉన్నతంగా

-7లో

హంతకులను చట్టసభలకు వెళ్లనివ్వొద్దు

అవినాష్‌రెడ్డిని ఓడించేందుకే కడప నుంచి పోటీ- న్యాయ నిర్ణేతలు ప్రజలే : ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి

విశాలాంధ్ర-లింగాల: వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలో శుక్రవారం ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె సుమారు 4 గంటల ప్రాంతంలో లింగాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ హంతకులను చట్టసభలకు వెళ్లనివ్వమని, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఓడించేందుకు తాను కడప లోక్‌సభ నుంచి పోటీ చేస్తున్నాన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలే న్యాయ నిర్ణేతలని వ్యాఖ్యానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ న్యాయం వైపు నిలబడి తీర్పునివ్వాలని కోరారు. ఎంతో సౌమ్యుడుగా పేరుతెచ్చుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మాజీ మంత్రి వివేకానందరెడ్డిని ఎంతో క్రూరంగా అతికిరాంగా హత్య చేసిన విషయం మీకందరికీ తెలిసిందేనన్నారు. అయితే మొదట ఈ హత్య ఎవరు చేశారలో తమకు కూడా తెలియదని, సీబీఐ అధికారుల విచారణంలో అవినాష్‌రెడ్డిని హంతకుడిగా నిర్ధారించారని పేర్కొన్నారు. అవినాష్‌రెడ్డిపై తమకు వ్యక్తిగత కక్షలేదన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో అవినాష్‌రెడ్డిని గెలిపించాలని తాను కూడా ప్రచారం చేసిన విషయాన్ని షర్మిలారెడ్డి గుర్తుచేశారు. కేవలం రాజకయంగా తనకు అడ్డువస్తున్నారని, భవిష్యత్‌లో తన ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తారనే ఉద్దేశంతోనే అవినాష్‌రెడ్డి మా చిన్నాన్నను హత్య చేయించారని ఆరోపించారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా ముఖ్యమంత్రి జగన్ కడప లోక్‌సభ స్థానం అవినాష్‌రెడ్డికి కేటాయించడం దారుణమన్నారు. అవినాష్‌రెడ్డి వంటి హంతకులు చట్టసభల్లో అడుగు పెట్టకూడదనే ఒకేఒక నిర్ణయంతో తాను కడప లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కన్న కలలను జగన్, అవినాష్‌రెడ్డిలు నెరవేర్చలేదని విమర్శించారు. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంటు ఏర్పాటు చేయాలని, కడప - బెంగళూరు రైలు మార్గం పూర్తిచేయాలన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కన్నకలలను నెరవేర్చేందుకు వారు ఏనైడా గట్టి ప్రయత్నం చేశారా అంటూ ప్రశ్నించారు. ఈ ప్రాంత వాసిగా తాను ఇక్కడే ఉంటానని, మీ మధ్య బతుకుతానని తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. జగనన్న ముఖ్యమంత్రి కాకముందు తాను కూతురైతే జగనన్న తనను బిడ్డగా చూసుకునేవారన్నారు. అయితే ముఖ్యమంత్రి అయిన తర్వాత పూర్తిగా మారిపోయారన్నారు. అప్పటి నుంచి తనకు జగనన్నతో పరిచయంలేదన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉద్యాన పంటలు సాగు చేస్తారని, రైతులకు కనీసం డ్రిప్ కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో జగనన్న ప్రభుత్వం ఉందని విమర్శించారు. వివేకా కుమార్తె సునితారెడ్డి

-7లో

ఓటమి భయంతోనే షర్మిల న్యాయయాత్రను అడ్డుకుంటున్న ప్రభుత్వం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : పిసిసి అధ్యక్షురాలు, కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి జిల్లాలో చేపట్టిన న్యాయాత్రపై జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతో వైసీపీ కార్యకర్తల ద్వారా అడ్డుకోవాలని చూస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన ఐదు సంవత్సరాల పాలనలో

-7లో

ఎన్నికల నేపథ్యంలో నిరంతర నిఘా ఉండాలి

కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ఓటర్లందరూ నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన వాతావరణం ఏర్పరచడం అధికారుల అందరి బాధ్యత. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమంగా తరలించే నగదు, మద్యం, గంజాయి, వస్తువులపై నిరంతర నిఘా ఉండాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, ఎన్నికలకు సంబంధించిన వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులతో జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో మోడల్ కోడ్ అమల్లోకి వచ్చిన పిదప... ఇప్పటివరకు రూ.5.74 కోట్ల విలువైన నగదు, సిల్వర్, మద్యం, గంజాయి తదితరాలు సీజ్ చేయడం జరిగింది. సీజర్ మేనేజ్మెంట్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. 24 గంటల్లోగా అందిన ఫిర్యాదులను పరిష్కరించాలి. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో తనిఖీలను

-7లో

జగనన్నా..! మా పొట్టకొట్టొద్దు !

- వేతనాలు లేవు..సౌకర్యాలు కానరావు
- కేంద్ర నిధులూ ఊడ్చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పల్లెల నుంచి వలసలు తగ్గిస్తాం..గ్రామీణ ప్రాంతాల్లోనే పేదలకు అన్ని వసతులూ అందించి..ఉపాధి హామీలో పనులు కల్పిస్తాం. ఇదీ ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం గుప్పిస్తున్న మాటలు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఉపాధి పని ప్రదేశంలో కనీస మౌలిక సదుపాయాలు లేక వేతనాలు అందక వేతనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారుల అవస్థలు తీరడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి నిధులు అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని ఇతర పథకాలకు మళ్లిస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం

-7లో

కోదండరాముని కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

ఏప్రిల్ 16 నుండి 26 వరకు బ్రహ్మోత్సవాలు- 17న శ్రీరామ నవమి, 22న కల్యాణోత్సవం

ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటించాలి : జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటిస్తూ.. ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండరామ బ్రాహ్మోత్స వాలు, కల్యాణ మహోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో... టీటీడీ ఈఓ ఏ.వి. ధర్మారెడ్డి, జేసి గణేష్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారు లు, టీటీడీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా

-7లో

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తాను అండగా ఉంటారని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గోపనపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు. అనంతరం గోపనపల్లి మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి పార్వతమ్మ,మాజీ డీలర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నుంచి పలు కుటుంబాలు రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -బద్వేలు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానుయేలు పిలుపునిచ్చారు. శుక్రవారం జేవీ భవన్ ప్రాంగణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ, రాజకీయ ఆర్థిక సామాజిక సమీకరణల కోసం రాజీలేని పోరాటం చేసి న్యాయ మంత్రి పదవిని తృణప్రాయంగా వదులు కొని మానవ హక్కులు ప్రసాదించిన,ప్రజానాయకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు బద్వేలు పట్టణం లో నెల్లూరు రోడ్ శివాలయం వీధి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలు ప్రజలు ప్రజా సంఘాలు దళిత నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రసాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ మునిరత్నం కార్మిక నాయకులు చంద్రమోహన్ రాజు జివిల్ నరసింహ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

కానపల్లెలో ఎమ్మెల్యే ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ కానపల్లె గ్రామం నుండి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, మల్లెల మురళీధర్ రెడ్డి, మల్లెల ఝాన్సీరాణితో పాటు పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కానపల్లె గ్రామంలో ప్రజలు బ్రహ్మరధం పట్టారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు మెచ్చి ప్రతి ఇంటిలోని సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కానపల్లె గ్రామంలో ప్రజలు ఏకపక్షంగా తీర్పును ఇస్తారన్నారు. శివచంద్రారెడ్డి తెలిసి తప్పు చేశారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వైసీపీని వీడి టీడీపీలో చేరారన్నారు. శివచంద్రారెడ్డి బంధువు రమణారెడ్డి తమకు మద్దతు తెలపడం కానపల్లె గ్రామంలోని ప్రజలు మా వెంటే ఉన్నారని, శివచంద్రారెడ్డి ఒంటరి వాడు అయ్యారన్నారు. తిరిగి అధికారంలోకి వస్తే కాపల్లె గ్రామంలో పూర్తి స్థాయి మౌళిక వసతులు కల్పిస్తామన్నారు.

టీడీపీది సంక్షేమం- వైసీపీది విద్వేషం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు నాయుడు గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ముస్లింలకు అన్యాయము జరగదని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయములో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ బీజేపీ సాకు చూపించి ముస్లిమ్స్ ని చంద్రబాబు నాయుడు కి దూరం చేయాలని వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కూయుక్తులు పన్ని మత విద్వేషాలకు పాల్పడుతున్నారని తెలిపారు. టీడీపీ బీజేపీ రాజకీయా పొత్తు మాత్రమే సిద్ధాంత పొత్తు కాదు. ఈ పొత్తు రాష్ట్ర ప్రయోజనాలకు కోసం మాత్రమేనన్నారు. 4% ముస్లిం రిజర్వేషన్ కోసం ఉన్నత న్యాయస్థానల్లో కోట్లు వెచ్చించి ముస్లిం పక్షాన న్యాయం పోరాటం చేసేది తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు అన్నారు. ముస్లిమ్స్ కి పెద్ద ఎత్తున సంక్షేమము, గుర్తింపు, భద్రత టీడీపీ తోనే సాధ్యమైంది అన్నారు. బీజేపీ పొత్తు తో ముస్లిమ్స్ బాధపడింది నిజమే కానీ చంద్రబాబు మీద అంతకన్నా ఎక్కువ నమ్మకం ముస్లిమ్స్ కి ఉందన్నారు. దుకాన్ - మకాన్,10 లక్షల మందికి రంజాన్ తోఫా, మసీదుల ఇమామ్- మౌజన్ లకి గౌరవ వేతనాలు,విదేశీ విద్యా, దులహన్ పథకం, కాబరస్తాన్లకు ప్రహరీ నిర్మాణం, సబ్సిడీ లోన్స్, విద్యా ర్థులకు సైకిల్స్, మహిళలకు కుట్టు మిషన్స్, హజ్ యాత్ర కి సబ్సిడీ,హజ్ హౌస్ నిర్మాణం పూర్తి, షాదీ ఖానాలు,కర్నూల్ లో ఉర్దూ విశ్వవిద్యాలయం చేశాం. ముస్లిమ్స్ కి ఈ వైస్సార్ ప్రభుత్వం ఏమీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. భాహిరంగంగా మేము ప్రజలకు తెలిసే విదంగా రాష్ట్ర ప్రయోజనాలు కోసం బీజేపీతో పొత్తు పెట్టుకున్నాము.మీ లాగా 5సంవత్స రాలనుండి ఇప్పటి దాక బీజేపీతో లోపయకారం ఒప్పందం తో ఉండి తెర వెనుక రాజకీయాలు చేస్తున్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ముస్లిమ్స్ కి న్యాయం జరగాలి అంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటమే ఏకైక మార్గం అని స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించండి

విశాలాంధ్ర-కొండాపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాక్షస పాలన అంతమొందించడానికి తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డ విశయం అందరూ గమనించాల్సిన విశయం అని మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ టీడీపీ అధ్యర్థి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లావనూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ వైవి నారాయణ రెడ్డిని కలిసి జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా బీజేపి తరపున పోటీ చేయుచున్న ఆది నారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి భూపేష్ రెడ్డిలు వారి స్వగృహంలో కలిసి మా గెలుపునకు సహక రించాలని కోరారు. ఈ సంధర్భంగా వారికి శాలువా లు కప్పి పూలమాలల తో సన్మానం చేసిన అనంతరం తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం వెంకయ్య కాల్వ గ్రామం లో మాజీ సర్పంచ్ నారాయణ వర్గీయులను కలిసి తమ విజయానికి సహకరిం చా లని కోరారు. గతంలో వీరంతా పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి వర్గీ యులుగా ఉండేవారు. త్వరలో వీరందరూ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అనంతరం మండలంలోని పుస్తికాయల పల్లె గ్రామంలో వైఎస్ఆర్సీపీ నుండి 20కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వీరికి భూపేష్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివనారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, రాం ప్రసాద్ రెడ్డి, గోరుశెట్టి బాబు, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లను అందిస్తామని ఎన్డీఏ కూటమి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ప్రజలకు తెలియజేశారు. పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలోభాగంగా పులివెందుల మున్సిపాలిటీలో రాజీవ్ గాంధీ నగర్ రాజారెడ్డి కాలనీలలో తొండూరు మండలంలోని మడురు గ్రామం ,వేముల మండలంలోని వి కొత్తపల్లి గ్రామం వేంపల్లి మండలం అల్లిరెడ్డిపల్లె తువ్వపల్లె గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలతో, టిడిపి ,బిజెపి, జనసేన,శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు.. లిమే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీ భుపేష్ రెడ్డి గారికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయా మండల ఇంచార్జిలు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎన్డి విజయ జ్యోతి

విశాలాంధ్ర - బద్వేలు : ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి శుక్రవారం బద్వేల్ నియోజక వర్గ పరిధిలోని గోపవరం మండలంలో బ్రాహ్మణపల్లి, రెడ్డివారిపల్లె, ఎస్ రామాపురం, నిరుద్దుల పల్లె, రేకులకుంట, టీ. సంద్ర పల్లె,బుచన పల్లె, రచాయిపేట, గోపవరం , శ్రీనివాస పురం గ్రామాలలో ఇంటి ప్రచారం చేశారు. ఒక్క సారి అవకాశం ఇవ్వాలని షర్మిల రెడ్డి నీ ఒక్క సారి గెలిపించాలని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు అచ్యుత రాజు, యువత అధ్యకులు మహబూబ్ బాషా , గోపవరం నాయకులు సాంబయ్య, కదిరయ్య , శేఖర్ రెడ్డి, డేవిడ్, పగడాల నర సింహా, జక్కరయ్య, సుధాకర్ రెడ్డి, చిన్న రామిరెడ్డి, మనోహర్ బాబు, వెంకటరామిరెడ్డి, రాజారెడ్డి, మద్దిలేటి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి గెలిపించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తోట్లపల్లె గ్రామ పంచాయతీలో వైకాపా ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి శుక్రవారం ఉదయం తోట్లపల్లె ఎస్సీకాలనీ, పాతూరు, నర్సిరెడ్డిపల్లె, పాపిరెడ్డిపల్లె గ్రామాలో ప్రచారం చేపట్టారు. జరగబోయే ఎన్నికల్లో వైకాపా గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. వైకాపా మళ్లీ అధికారంలోకి రావాలంటే మళ్లీ మీ కుటుంబానికి సంక్షేమ పథకాలు రావాలన్న ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం తమ ప్రభుత్వమే అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, ఆరు పథకాల గ్యారెంటీలో మళ్లీ మోసకారి మాటలతో ప్రజల్లోకి వస్తున్నారని, మీ కుటుంబాలకు మేలు జరిగిఉంటేనే వైకాపాకు ఓటు వేయాలని చెప్పిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటమి భయంతో చంద్రబాబు కూటమిని అడ్డుపెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని, ఆయన మాటలను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఇంచార్జ శెట్టిపల్లె అశోక్‌కుమార్ రెడ్డి(బాబ్జి), మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీమన్నారాయణ, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీర నారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్‌యాదవ్, రాయపురెడ్డి రమణారెడ్డి, మన్యం రవిశంకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చిన్న ఓబుల్‌రెడ్డి, నేలటూరు సుబ్బారెడ్డి, పాలరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉమాపతి, జోగయ్య పాల్గొన్నారు.

భారీ ఎత్తున వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర -మదనపల్లి: 32 వార్డులోని వైసిపి కార్య కర్తలు శుక్ర వారం భారీ ఎత్తున టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు ఈ సందర్భంగా సాజన్ బాగా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 165 సీట్లు గెలుపు పొందుతున్నామని, ఈ రాష్ట్రానికి దిక్సూచి చంద్ర బాబు నాయుడు అని ఆయన పరిపాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు కష్టపడేవారు లక్ష పదివేల మంది వరకు ఉన్నారని. నిరంతరం వారు ప్రజలలోకి వెళ్లి పార్టీ కోసం కష్టపడుతున్న వైనం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు . ఇప్పటికే మదనపల్లి నియోజక వర్గం టిడిపి హస్తగతం అయిందని. నీరు గుట్టపల్లి మహిళలు 32 వ వార్డు వైసిపి కార్యకర్తలు చేరడం సంతోషదాయకమన్నారు. వారికి ఎల్లవేళలా నా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని టిడిపి కార్యకర్త వెంట నేను ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్ , నాదెండ్ల వెంకట శివ అన్న, చిన్నబాబు,సంఘం హరి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-గాలివీడు: సందీప్ రెడ్డి (24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం మండలకేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్సై వెంకటప్రసాద్ కథనం మేరకు మండలకేంద్రంలోని ఆవుల శెట్టి వారిపల్లె నూలివీడు మార్గంలో నివాస ముంటున్న మెడికల్ స్టోర్ నిర్వాహకుడు ఎర్రనాగు ప్రతాప్ రెడ్డి,అరుణమ్మ దంపతుల ఏకైక కుమారుడు సందీప్ రెడ్డి(24) ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.వివరాల్లోకి వెళితే తమ నివాసంలో మేద పైన గదిలో వుంటున్న మృతుడు సందీప్ ఉదయం ఎంతసేపటికీ క్రిందకు రాకపోవడంతో సందేహం వచ్చిన మృతుడు తల్లి గదివద్ద కు వెళ్లి పదేపదే పిలవసాగింది.ఎంతసేపటికీ తలుపు తెరవకపోవ డంతో కంగారు పడిన ఆమె గట్టిగా అరవి చుట్టుప్రక్కల వారి సాయంతో తలుపు బద్దలుకొట్టి చూస్తే సందీప్ ఫ్యాన్ కు వ్రేలాడు తూ కనిపించాడు. చేతికందొచ్చిన కొడుకు ప్రయోజకుడై తమ కుటుంబానికి అండగా వుంటాడనుకున్న తరుణంలో ఇలా విగత జీవిలా పడివుండటం చూసి తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. ఈఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నా యి. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

వైసీపీ అభ్యర్థి నిషార్ అహ్మద్

విశాలాంధ్ర -మదనపల్లి: ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని మదనపల్లి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి నిషా అహ్మద్ అన్నారు శు క్రవారం ఆయన వేంపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ పార్టీకి మరోసారి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. గతంలో ఎనోళ్ళు లేని విధంగా జగన జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇతరుల మీద ఆధారపడకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎలాంటి దళారీలను ఆశ్రయించకుండా సచివాలయము మరియు వాలంటరీ వ్యవసాయం తీసుకొచ్చి ప్రజలకు సేవ చేసిన ఘనత కూడా జగనన్నది అన్నారు కావున ప్రతి ఒక్కరు వైఎస్ఆర్పి ని గెలిపించడానికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు డాక్టర్ భవ్య సుబ్బారెడ్డి వెలుగు చంద్ర మరియు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అధికారికంగా జరపాలి

విశాలాంధ్ర - బద్వేలు : ఏప్రిల్ 14వ తేదీ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ, గ్రామాన అధికార కంగా జయంతి ఉత్సవాలు జరపాలని బద్వే లు దళిత సంఘ నాయకులు కోరారు. శుక్రవారం నాడు పాత్రికేయుల సమావేశం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య మాట్లాడు తూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా ఆయన జయంతి కార్యక్రమల ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. జమీందారులకు పన్ను కట్టే వాళ్లకు, డిగ్రీ చదువుకున్న వాళ్లకు మాత్రమే ఓటు హక్కు కావాలని ఆనాడు రాజకీయ నాయకులు అంటే దానికి అంబేద్కర్ వ్యతిరేకంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని చెప్పి పట్టుబట్టి రాజ్యాంగంలో పొందుపరిచారు. ఈరోజు సర్పంచులుగా, ఎంపిటీసీ లుగా జడ్పిటిసిలుగా, ఎమ్మెల్యేగా, ఎంపీలుగా మంత్రులుగా ముఖ్య మంత్రిగా ఉన్నారంటే ఆయన పెట్టిన బిక్ష అనఅన్నాడు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు వినియోగించుకొని పాలకులు అవుతారో ఓటు హక్కును అమ్ముకొని బానిసలు అవుదామా మనమే తెలుసుకోవలసిన పరిస్థితి ఆసన్నమైందని, ఓటును నిర్భయంగా, స్వేచ్ఛగా మీకు నచ్చిన వారికి ఓటు హక్కును వినియోగించుకొని, ఈ దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు బత్తల కూరి కేశవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెద్దులపల్లె శికామణి, అంబేద్కర్ ఆశయ సాధన సమితి తాలూకా అధ్యక్షుడు ప్రసాదు, దళిత నాయకులు రాజశేఖర్, మల్లయ్య, సంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కోడలు నంద్యాల మీనా, కుమార్తెలు మెట్టుపల్లె అనురాధ, వెన్నపూసల అరుణమ్మలు 31వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని మహిళలకు సంబంధించి సంవత్సరానికి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, నిరు ద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, పెన్షన్ పెంపు తది తర పథకాల ను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను భారీ మెజార్టీ తో గెలిపించా లని అభ్యర్థించా రు. ఈ కార్యక్రమం లో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శివకళ్యాణి, తేదేపా పట్టణ అధ్యక్షురాలు బోగాల లక్ష్మి నారాయణమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-పులివెందుల: 2024 ఇంటర్ ప్రథ మ ద్వితీయ ఫలితాలలో పులివెందుల శ్రీ సాయి చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాం డెంట్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అద్భుత ఫలితాలను సాధిస్తూ పులివెందుల గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ ఎన్నో విజయాలతో ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశాలను సొంతం చేసుకోవడం శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకే సొంతమైందన్నారు. 2024 ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రియదర్శిని బైపీసీ విభాగంలో 960 మార్కులతో, 966 మరియు ఎంఈసి విభాగంలో చరణ్ ప్రీతి, 925 మరియు ప్రథమ సంవత్సరంలో గణిత విభాగంలో 448 బైపీసీ విభాగంలో హరీష్ కుమార్ రెడ్డి 440 మరియు సీఈసీ విభాగం నందు 414 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ చూపి మొత్తం మీద 75 శాతం ఉత్తీర్ణతా శాతం తో విజయాలను సాధించ డం పట్ల గర్వపడుతున్నామని. ఈ ఫలితాలు సాధించడంలో సహకరించిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు మరియు విశేష కృషి చేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

తపస్య జూనియర్ కళాశాలలో: పులివెందుల పట్టణ పరిధిలోని తపస్య కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారు. కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలో మండల ద్వితీయ స్థానం సాధించి చరిత్ర సృష్టించారని కరస్పాండెంటు చంద్రప్రసాద్ రెడ్డి. వైస్ ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డిలు తెలిపారు. ముమ్ముందు కూడా ఇదే అద్భుత ఫలితా

ఐఎన్‌టిఎస్ఓ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్/ లక్కిరెడ్డిపల్లి: స్థానిక మదనపల్లి రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) ఫలితా ల్లో మొదటి ఐదు బహుమ తులు, 77 బంగారు పథకాలు, నాలుగు ప్రత్యేక బహుమతులు సాధించి నట్లు పాఠశాల ప్రిన్సిపల్ శివార్జునరెడ్డి తెలిపారు. ఇందులో మొదటి బహుమతి ఎస్. ఆయేషా ఫసిహ లెనోవో టాబ్ ను సాధించింది. నాగ సుధీష్ణ ,చాతుర్య లు రెండవ మరియు మూడవ బహుమతులుగా స్మార్ట్ వాచ్ లను సాధించారు. వెంకట లోకేష్, అఫ్తాబ్ జమాని నాలుగవ బహుమతిగా బ్యాక్ ప్యా క్ లను సాధించారు. మనోజ్ కుమార్, సిరి మరియు నాగ సుదీక్ష లు ఐదవ బహు మతిగా గిఫ్ట్ బాక్సు లను సాధిం చారు. బహుమ తులు మరియు పథకా లను సాధించిన విద్యార్థులను చైతన్య పాఠశాలల ఏజీఎం రమణ, ప్రాంతీయ సంచాలకులు మహబూ బ్ బాషా లు బహుమతులు పథకాలు మరియు ప్రశంస పత్రా లతో అభినందిం చారు. ఈ కార్యక్ర మంలో ప్రతాప్, అకడమిక్ డీన్ సురేష్, ప్రమీల, కుటుంబరావు, ఏవో రామ నాథరెడ్డి , పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని సంకేపల్లి బ్రిడ్జి నిర్మాణం పనులను ఏపీఆర్ఆర్‌పి ప్రాజెక్టు అడ్వైజర్ ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణం పనుల జాప్యానికి గల కారణాలను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వంతెన అందుబాటులోకి తేవాలని ఆయన ఆదేశించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి స్థానిక పంచాయతీ రాజ్ ఇంజనీర్లకు నిర్మాణంలో నాణ్యతకు సంబంధించి పాటిం చాల్సిన విధి విధానాలపై శిక్షణ ఇచ్చారు. ప్రాజెక్టు అధికారి వెంట పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వి.శ్రీనివా సరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్యాం సుందర్‌రాజు, డీఈఈ ఎస్. విజయభాస్కర్ రెడ్డి, ఏఈలు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

అనారోగ్యంతో మహిళా మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని తొట్లపల్లె గ్రామ పంచాయతీ బీసీ కాలనీకి చెందిన గోవిందాయపల్లె సుబ్బమ్మ (53) ఇటీవల కొంత అనారోగ్యంతో ఉండే దని ఏప్రిల్ నెల నుండి ఎండలు తీవ్రంగా ఉండటంతో వడగాలులకు గురై గురువారం మృతి చెందిందని కుటుంబసభ్యు లు, గ్రామస్తు లు తెలిపారు. ఈ నెల 5వ తేదిన పింఛన్ కొరకు వెళ్లి అక్కడ ఎండకు సొమ్మసిల్లి పడటంతో ఇంటికొచ్చి మంచానికే పరిమితమై నట్లుగా, వాహనంలో చికిత్స కొరకు తీసుకె ల్తుండగా మృతి చెందదని, వడదెబ్బతోనే మృతిచెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా శివ కిషోర్ రెడ్డి

విశాలాంధ్ర -కమలాపురం : భారతీయ జనతా పార్టీ కమలాపురం మండల అధ్యక్షు డిగా శివ కిషోర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జిల్లా ఉపాధ్యక్షులు వైఎం రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఏకీగ్రీవంగా ఎన్నుకోబడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకేశవరెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

కూటమి ఎంపీ అభ్యర్థిని కలిసిన టిడిపి జిల్లా నాయకులు

విశాలాంధ్ర-రాయచోటి: రాజంపేట పార్ల మెంటు కూటమి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజుతో కలిసి ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ముస్తాక్ హుస్సేన్ కలిశారు. ఈ సందర్భంగా జరగబోవు ఎన్నికలలో కూటమి అభ్యర్థుల గెలుపుకు తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమిలోకి పలు చేరికలపై వారు దృష్టి పెట్టారు.

ఇంటర్ ఫలితాలలో గీతాంజలి విజయభేరి

విశాలాంధ్ర-రాజంపేట : రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గీతాంజలి కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల కరస్పాండెంట్ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డి.వైష్ణవి ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని 457, ఈ. ప్రియహాసిని 445, సి.వెంకట అఖిల్ 443, ఎం.భాస్కర్ 426 మరియు సి ఈ సి గ్రూపు నందు ఏ.ధర్మతేజ 415 సాధించారని, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో బైపిసి గ్రూపు నందు వి.రాశి 938, జి.వి నీలిమ 933, కె.అభిషేక్ 908 మరియు ఎం పి సి గ్రూపు నందు ఏ.చక్రపాణి 902 మార్కులు సాధించినట్లు తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

విశాలాంధ్ర-అట్లూరు : మే 13 జరగనున్న ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కోవాలని మైదుకూరు డిఎస్పి, రవికుమార్ బద్వేల్ రూరల్ సిఐ విక్రమ్ సింహ, అట్లూరు ఎస్సై కేసిరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు అట్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలు మైదుకూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో అట్లూరు ఎస్సై కేసిరాజు పోలీస్ సిబ్బంది కమలకూరు ,మన్యం వారిపల్లె, కామసముద్రం వేములూరు క్రాస్ అట్లూరు అట్లూరు క్రాస్ రోడ్ రెడ్డిపల్లి, కొండూరు, ఎస్ వెంకటాపురం ,కొంభగిరి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రానున్న సాధారణ ఎలక్షన్ సందర్భంగా అట్లూరు పోలీస్ స్టేషన్ అత్యంత సామస్యత్మక గ్రామాల్లో పోలీస్ కవాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు పోలీస్ సిబ్బంది భాస్కర్ నాగేశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆర్ఆర్జిఆర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్స రం ఫలితాల్లో మండల కేంద్రంలోని రెడ్డెప్ప గారి రాజ గోపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యా ర్థులు మెరిశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి మార్కు లు సాధించారు. కాలేజీలో చదువుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఎస్ ముసిఫిర -929మార్కులు,కే నందిని 896మార్కులు,పి చరిత 846, మొదటి సంవత్సరం ఫలితాల్లో జే హర్షిక 456, మార్కులు, టి ఉసిరిన 414, ఎస్ ప్రణీత 389 మార్కులతో కళాశాలలో అత్యధిక మార్కులతో టాపర్లుగా నిలిచారు.ఆర్ ఆర్ జి ఆర్ కళాశాలలో కార్పొరేట్ స్థాయిలో బోధన అందిస్తుండడం తోనే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తున్నారని ప్రిన్సిపాల్ జయచంద్రా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారిని ప్రిన్సిపాల్, అధ్యాప క బృందం, సిబ్బంది శుక్రవారం అభినందించారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కళాశాల యాజమాన్యం కష్టపడుతున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

శ్రీకృష్ణదేవరాయులను గుర్తుకుతెస్తున్న జగనన్న పాలన

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగనన్న పాలన చూస్తుంటే అలనాటి శ్రీకృష్ణదేవరాయుల పాలన గుర్తుకు వస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని వైయస్సార్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గం స్థాయి బలిజ సోదరులకు ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ శీకృష్ణదేవరాయలు అంటే గుర్తుకు వచ్చేది ఆలయాలు, నీటి నిల్వలకు సంబంధించి ఆయన చేసిన అభివద్ధి పనులు గుర్తుకు వస్తాయన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయన ఆశయాలు నెరవేర్చారని తెలిపారు. అంతేకాకుండా పులివెందుల పట్టణంలో విద్యాభివృద్ధికి సంబంధించి పాలెం దొరస్వామి నాయుడు స్థలాన్ని కేటాయించారని అక్కడ ఒక స్కూల్ కాలేజీ కూడా ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వాలు అక్కడ కావాల్సిన సదుపాయాలు సమకూర్చలేకపోయాయని కానీ జగనన్న ప్రభుత్వంవస్తూనే ఆ పాఠశాలను ఒక మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దారన్నారు అంతేకాకుండా విద్యాభివృద్ధి పెద్దపెట్టవేసి ప్రతి ప్రభుత్వ పాఠశాలను దిశా దశ మార్చిన ఏకైక ముఖ్యమంత్రిమన జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాపై ఎన్నో కుట్రలు పన్నుతున్నారని, కానీ నేను ఏ తప్పు చేయనని అన్నారు. జగనన్నని ఎదిరించలేక, కూటమితో పార్టీలన్నీ ఒకటే అబద్దానికి రంగులు పూసి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.. బలిజ కాపు సోదరులకు జగనన్న ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని, ఇప్పటికి కూడా రాబోయే ఎన్నికల్లో బలిజ సోదరులకు 31ఎమ్మెల్యే స్థానాలను, ఎంపీ కి ఐదు స్థానాలను ఇచ్చిన ఘనత జగన్ అన్నదేనని, కానీ ఈ కూటమి మాత్రం వీరికి ఎమ్మెల్యే స్థానాన్ని 23, ఎంపీ స్థానాలను మూడు మాత్రమే ఇచ్చిందని అంటే బలిజ సోదరులపైన ఎంత నిబద్ధతగా సీఎం జగనన్న పని చేస్తున్నారు అనేది తెలిసిపోతుందన్నారు. అలాగే కాపు నేస్తం ఏర్పాటుచేసి ఎంతో నిధులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు, ఆలయాల అభివృద్ధి కూడా ఒక పులివెందుల సంబంధించి దాదాపు రూ.100 కోట్ల పై నిధులు ఇచ్చారన్నారు. మీకు ఏం కావాలో ముందే తెలుసుకొని ఇచ్చే నాయకుడు జగనన్న అని అన్నారు. రైతన్నలకు ఎటువంటి నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు కోసం ప్రాజెక్టులను విస్తరణ చేసి నీటి నిల్వ ఉంచి , కొన్ని వేల ఎకరాలకు సాగు ,తాగు నీరు అందించిన వ్యక్తి జగనన్న అన్నారు . గతంలో ఎప్పుడే గాని గండికోట జలాశయంలో 5,6 టీఎంసీలు కన్నా నీరు నిల్వ ఉండేది కాదని. జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే 27 టీఎంసీల నీరును నిల ఉంచారన్నారు. ఈ ప్రాజెక్టు కింద 900 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా 14 గ్రామాలకు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చిత్రావతి ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కువ నీరు ఉండేది కాదని, కానీ జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే సంవత్సర పది టీఎంసీలు నిలువ జరిగిందని అన్నారు.16 నెలలు వర్షాలు లేక, నీటి సమస్య తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పుడు కూడా రైతులకు సాగునీరు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2014లో ఇప్పుడున్న కూటమి ఎన్నో అబద్ధాలు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని చేపట్టాయని ప్రభుత్వం చేపట్టిన తర్వాత హామీలను మర్చిపోయారని. 2019 ఎన్నికల్లో జగనన్న చెప్పిన హామీలన్నీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ఐదేళ్లలో మొత్తం హామీలను నెరవేర్చారన్నారు.మళ్లీ అదే కూటమి ఎన్నో హామీలు ఇస్తూ వస్తున్నారని ఈసారి ప్రజలు నమ్మబోరని ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడికి ప్రజలు పట్టం కడతారని ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడే ఏకైక నాయకుడు సీఎం జగనన్న అని అన్నారు. కూటమి పార్టీ ఓట్ బ్యాంకింగ్ రాజకీయాలు చేస్తున్నారని. ప్రజల జాగ్రత్తగా ఉండాలని, మాటకు కట్టుబడే వైసిపి పార్టీకే ప్రజలు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. అంతకు మునుపు శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇంచార్జ్ వైయస్ మధు లు నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, రంగనాథ స్వామి గుడి మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సోపాల వీర, మురళి, తోటం శెట్టి హరికృష్ణ, కౌన్సిలర్ శైలజ, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్, కౌన్సిలర్ జేపీసీ ఇన్చార్జ్ కిషోర్ లు పాల్గొన్నారు

ఇంటర్ ఫలితాలలో రీజెన్సీ నలంద ప్రభంజనం

రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ ర్యాంక్ సాధించిన సంధ్య

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను అభినందించిన చైర్మన్ జి ఎన్ నాయుడు

విశాలాంధ్ర - రాజంపేట: పోటీ పరీక్షల్లో నైనా.. పబ్లిక్ పరీక్షల్లోనైనా రీజెన్సీ నలంద విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి, ద్వితీయ ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థిని తేజస్విని 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించారు. వీరితో పాటు మరి కొంతమంది విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మార్కులు సాధించారని రీజెన్సీ విద్యాసంస్థల సీఈఓ గుడారు చందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో సుహన పీర్దోజ్ 464 / 470 సాధించి రాజంపేట లోనే ప్రథమ స్థానం లో నిలిచింది, అలాగే బై.పి.సి విభాగం లో సి. తేజస్విని - 434 / 440, సి.ఈ.సి విభాగంలో యన్. సంధ్య -487 7500 సాదించారు. ద్వితీయ సంవత్సరం యం.పి.సి పలితాలలో రుద్రా రెడ్డి 978/1000, బైపీసీ విభాగంలో తానియా -966/1000, సిఇసి విభాగంలో షాహినాబాను 934/1000 మార్కులు సాధించి రాజంపేట పట్టణంలో టాపర్ గా నిలిచారు. ఇలాంటి పలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డా.జి.యన్. నాయుడు అభినందించారు. అనంతరం సీఏఓ గుడారు విజయ్ చందు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించడం సంతోషదాయక మన్నారు. కార్పొరేట్ కళాశాలలకు మించి రీజెన్సీ నలంద విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అన్నారు.

విద్యార్థులు పై చదువుల్లో ఇంకా మంచి ర్యాంక్ లు సాధించి, చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేం దుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి పలితాలను ఇంక ఎన్నో సాధిస్తామ ని అలాగే ఇంతటి పలితాలకు కారణమైన లెక్చరర్స్ ను సి.ఎ.ఒ . గుడారు విజయ్ చందు అభినందించారు.

నేడు ఎస్ వెంకటాపురంలో ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలోని అతి పెద్ద దళిత కాలనీ అయినా కుంభగిరి గ్రామ పంచాయతీలోని సోమ శిల ముంపు గ్రామాలైన ఎస్.వెంకటాపురం లో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం నేడు అనగా శనివారం సాయం త్రం ఐదు గంటల నుంచి ఎస్ వెంకటాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తు న్నట్లు బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు బిజెపి జనసేన నాయకులు బూత్ కమిటీ సభ్యులు ప్రచారంలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు.

కందనూరు పుల్లయ్య జ్ఞాపకార్థం ఉచిత తాగునీరు

విశాలాంధ్ర -మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీలో ఎదురుకుంటున్న తీవ్ర నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ఉచిత తాగునీటిని ఏర్పాటు. చేసిన కీర్తి. శేషులు కందనూరు పుల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రిటైర్డ్ కల్నల్ కె వి ఎస్ ఆర్ గోపి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో నీటి కొరత వున్న ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి కొరత ఎక్కువగా ఉంది కావున మైదుకూరు పట్టణంలోని ప్రజల నీటిని పొదుపుగా వాడుకోవాల్సిందిగా ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రజాసేవ కార్యక్రమాలకు ముందుంటానని ఆయన హితువు చేశారు.

మద్యం బాటిల్స్ స్వాధీనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని మలకత్తువ చెక్‌పోస్టు వద్ద సీఐ ఎస్.చిరంజీవి ఆదేశాల మేరకు ఎస్ఐ వి.మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా కలసపాడు మండలం మామిళ్ళ పల్లె గ్రామానికి చెందిన బక్కి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి అను వ్యక్తి వద్ద నుండి 9 మద్యం బాటిల్స్‌ను స్వాధీన పరుచుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే కలసపాడు మండలం మామిళ్ళ పల్లె గ్రామానికి చెందిన బత్తుల బాల గంగరాజు అను వ్యక్తి వద్ద నుండి కూడా 15 మద్యం బాటిల్స్‌ను స్వాధీన పరుచుకుని గంగరాజుపై కేసు నమోదు చేసినట్లు పోలీసలు తెలిపారు.

నల్లారిని కలిసిన బిజెపి అధ్యక్షులు అమర్నాథ్ శర్మ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండల బిజెపి అధ్యక్షులు అమర్నాథ్ శర్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతామని రాయలసీమ వెనుక బాటుతనంగా ఉందని మాజీ ముఖ్యమంత్రిగా అనుభవం గల నల్లారి విజయం సాధిస్తే రాయలసీమ, అభివృద్ధి బాటలో ఉంటుందని తెలియజేశారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలోనీ ఆలీ ఎలక్ట్రికల్స్ యజమాని మౌలాలి (25) అప్పుల బాధ తాళలేక శుక్రవారం తెల్లవారు జామున పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు లక్కిరెడ్డిపల్లె ఎస్సై విష్ణువర్ధన్ తెలియజేశారు. చింతకుంటవాండ్ల పల్లెకు చెందిన మౌలాలి లక్కిరెడ్డిపల్లి టౌన్ లో ఎలక్ట్రికల్ షాప్ ఏర్పాటు చేసు కుని జీవనం సాగిస్తూ ఉండేవాడనీ, అప్పులు ఎక్కువ అవడంతో పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు బంధువులు తెలిపారని ఎస్సై తెలిపారు. ఈ మేరకు మౌలాలి మృతదేహాన్ని లకిడిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా అనంతరం బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కడప శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ బి. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసిలో ఎస్. ఉమర్ ఫరూక్ 464/470 మార్కులకు కె. రేణుక 464, మహమ్మద్ సాద్ 463, వెంకట సాయికృష్ణ 463, శ్రావన్ శ్రీనివాస్ కుమార్ 462, సఫియా 462, అసిఫా 461, హన్సిక 461, బైపిసి విభాగంలో 435/440 మార్కులు హృతికా, వసుంధర 434, సునంద 430, ఫరీకా మసురూర్ 430, అనిక అంబీర్ 429 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో దీపిక అపర్ణ 983/1000, దీపిక 980, జై శ్రీ 976, సుజిత 976, స్పందన 973 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో గీతిక రెడ్డి 983, తన్మ 979, హర్షిత శరన్ 978, శ్రీలక్ష్మి 977, తేజస్వి బస్సి 970 మార్కులు సాధించడంతోపాటు అత్యుత్తమ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారని తెలిపారు. పోటీ పరీక్షల్లో టాప్ ర్యాంకుల సాధన ధ్యేయంగా కృషి చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్ష మార్కులు సాధనలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడం అనేది శ్రీ చైతన్య సంస్థ విశిష్ట ప్రణాళిక, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కృషి, ప్రోత్సాహమని ఆ సంస్థల డైరెక్టర్స్ సుష్మ, నాగేంద్ర కుమారులు తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీ చైతన్య తిరుపతి డివిజన్ ఏజీఎం బివి ప్రసాద్, డీన్ కెజీ ప్రసాద్, విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, అడ్మిన్ ఆఫీసర్లు సి.మనోజ్ కుమార్, వి. మల్లికార్జున స్వామి, వైస్ ప్రిన్సిపల్స్- ఎం రాజా. వి. శివప్రసాద్ అభినందించారు.

వివాహ వేడుకలకు హాజరైన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని వికలాంగుల కాలనీలో కోడిగండ్ల వెంకటేశ్వ ర్లు చెన్నమ్మల ఏకైక మిత్రుడు నరసింహ శివానిలా నూతన వధూవరులను ఈ సంద ర్భంగా వైసిపి రాష్ట్ర నాయకుడు సాయి నాథ శర్మ ఆయన సతీమణితో ఆశీర్వదించారు.

ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పకడ్బందీగా ఈవీ ఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా ఈవీఎం లు మరియు వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఏప్రిల్ 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని దీంతో జిల్లాలో పకడ్బందీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం నూతన సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నేడు అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టడం జరిగిందన్నారు. ఈవీఎం వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జీపిఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను తరలించడం జరుగుతుందన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ తిరిగి సీఎం కావాలి

విశాలాంధ్ర-సిద్ధవటం : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు భరత్ రెడ్డి తెలిపారు. సిద్ధవటం మండలంలోని లింగంపల్లి, కడపా యపల్లి, దేగనాపల్లి, ఖాజీపల్లి, మంగనవాండ్ల పల్లి, టక్కోలు గ్రామాల్లో శుక్రవారం వైసీపీ నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠ రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, లీగల్ సెల్ కార్యదర్శి నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు సింగం క్రిష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి వలిచాన్, ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల శివయ్య, కుప్పం సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, సయ్యద్ హిదాయ తుల్లా, ఆలం గోపాల స్వామి, ఆలం చైతన్య, రావుల సుబ్బా రెడ్డి, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, కడపాయపల్లి నాయకులు శివరామి రెడ్డి, శివారెడ్డి, సిద్ధవటం మండల వైసీపీ నాయకులు బత్తుల భక్తుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-సిద్ధవటం : మండలంలోని టక్కోలు ఎస్సీ కాలనీలో శుక్రవారం సీతా లక్ష్మణ హనుమాన్ సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేద పండితులు యంత్ర స్థాపన, శిఖర స్థాపన, మూలమంత్ర జప పూజలు, ప్రాణ ప్రతి ష్ఠ జ్వాలా దర్శనం, గోదర్శనం, కన్యాదర్శ నం, పూర్ణా హుతి, అగ్నిహోమం పలు కార్యక్రమాలను నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు.

రాష్ట్రమంతా ఒక తీరు.. రాజంపేటలో ఒక తీరు

రాజకీయాన్ని వ్యాపారం చేశారు: పోతుగుంట

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రమంతా ఒక తీరు రాజంపేటలో ఒక తీరు అని రాజంపేటలో రాజకీయా న్ని వ్యాపారం చేశారని బిజెపి రాజంపేట ఎన్నికల ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేటలోని ఏబి చంద్రారెడ్డి గార్డెన్స్ లో ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అలాగే రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి సుబ్రమణ్యం హాజరైనారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రాజంపేట రెవిన్యూ డివిజన్ బ్రిటిష్ కాలంలోనే ఎంతో కొంత అభివృద్ధి చెందిందని తర్వాత పాలకులు ఏమి పట్టించుకోలేదని ఇది పూర్తిగా నిర్లక్ష్యా నికి గురైందని, ఈ ప్రాంతాన్ని పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అభివృద్ధి చేస్తామని ప్రజల కోరికలు అన్ని తీరుస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు రాజంపేటకు జిల్లా కేంద్రం రావాల్సిందే అలాగే మెడికల్ కాలేజీ రావాల్సిందే స్థానిక ఎంపీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా ఆ రెండు కూడా ఈ ప్రాంతం నుంచి తరలి పోయాయని వారు అన్నారు. తిరిగి వాటిని తీసుకొచ్చి పూర్వ వైభవం కలిగిస్తామని తెలిపారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఈ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో 12.5 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ప్రతి ఒక్కరు నెత్తి పైన రెండు లక్షల అప్పు మోపిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వారు విమర్శించారు. అలాగే ఈ రాష్ట్రానికి ఎన్నో విపత్తులు వచ్చాయని ఉదా హరణకు తిత్లి తుఫాన్, హుదూద్ తుఫాన్ వాటన్నిటి కన్నా మించిన నష్టాన్ని కలిగించినది ఏదైనా ఉందంటే అది 2019లో జగన్మోహన్ రెడ్డి రూపంలో మన రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద దరిద్రం అని, ఈ హరిష్టం కారణం గానే ఈ రాష్ట్రం ఎంతో వెనకబడిపోయిందని కానీ ప్రజలందరూ కూడా బుద్ధి చెప్పి, ఇంటికి సాగనం పడానికిసిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలోపలు ప్రాంతాల నుంచి తెలుగుదేశం, బీజేపీ జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గంలోని రైల్వేకోడూరు ఓబులవారిపల్లి మండలాలలో టౌన్, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత విద్యుత్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు నేడు శనివారం ఉదయం ఏడున్నర గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించాలని డిఇఇ ఎం.భాస్కరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్లు కింద పెరిగిపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించడం, ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయ డం జరుగుతుందన్నారు.వేసవిలో లోఓల్టేజ్ సమస్యలను పరిష్కరించి మెరుగైన విద్యుత్ సరఫరా కోసం నాలుగున్నర గంటల పాటు విద్యుత్ కోత అమలు చేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ కు సహకరించాలని డిఇఇ కోరారు.

బత్యాలను కలిసిన మాజీ సిఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడును శుక్రవారం రాత్రి ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు, బత్యాల అభిమానులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇరువురు పలు విషయాలపై చర్చించు కున్న ట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో రాజం పేట నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, బత్యాల అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఏపీ మోడల్ కాలేజ్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె లోని ఏపీ మోడల్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో కీర్తి 338-440 (బైపిసి),వంశీ (ఎంపీసీ) 352-470, నాగేశ్వరి 421-500 (ఎంఈసి) మార్కులు సాధించారన్నారు. ఇంటర్ రెండవ సంవత్స రంలో మహాలక్ష్మి 883-1000 (బైపిసి), శ్రీదేవి 82 2-1000 కే. చందు 826-1000 (సీఈసీ), ధనుష్ 722-1000 (ఎంపీసీ), సుస్మిత 702-1000 (ఎంఈసి) మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం 46 శాతం ద్వితీయ సంవత్సరం 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే అంబేద్కర్ బాలికల గురుకుల కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో టీ. భార్గవి (ఎంపీసీ) 908-1000, శైలజ 912-1000 (బైపీసీ) మొదటి సంవత్సరంలో శిరీష 430-470 (ఎంపీసీ) హర్షిత, 381-440 (బైపీసీ), కళ్యాణి 381-440 (బైపిసి) మార్కులు సాధించాలని ప్రిన్సిపల్ విజయ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కాలేజీ లో 85 శాతం అలాగే కస్తూరిబా గాంధీ గురుకుల కాలేజీలో మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ నాగలక్ష్మి తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-పీలేరు: విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో పీలేరు పట్టణంలో అగ్రగామిగా ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కారాస్పాండండ్ సుధానంద రెడ్డి,ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల నందు ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో చైతన్య విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి అన్నమయ్య జిల్లాలోని అగ్రగామిగా నిలిచారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం నందు 900 మార్కులకు పైగా 25 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం నందు 400 మార్కులు పైగా 37 మంది విద్యార్థులు సాధించి పీలేరు పట్టణంలోనే తమ విద్యార్థులు ప్రతిభా చాటారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ నాయుడు,చంద్రశేఖర్ అధ్యాపక బృందము తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- మదనపల్లి: శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీ జ్ఞానాంబిక జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా విజయ దుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతానికి విలేకరులతో మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితా ఎంపీసీ గ్రూపు నందు సి వాణి 987 మార్పులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ మార్గం సాధించిన విద్యార్థులకు స్వీట్లను పంచి వారిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో రాటకొండ చిన్నా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్టస్థాయిలో ప్రతిభ చాటిన
వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రశాంత్ నగర్ లోని వెంకటరెడ్డి శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్ నందు జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు నందు పి లహరి.987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. విధంగా జ్యోతి వర్మ 983 మార్కులు, బుష్రా అంజుమ్, ఫయాజ్ సుల్తానా 982 మార్కులు, బి సందీప్ నాయక్ 981 కుమార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా జూనియర్ ఎంపీసీ గ్రూప్ నందు దేదీప్య సాయి 467 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అంతేకాకుండా వీరితోపాటు ఎక్కువ మంది విద్యార్థులు మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మొత్తం మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు కళాశాల డైరెక్టర్ హేమంత్ కుమార్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఇంతటి కృషికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలను ఆయన తెలిపారు.

మద్యపానం నిషేధం హామీని తుంగలో తొక్కిన జగన్మోహన్ రెడ్డి:టిడిపి

విశాలాంధ్ర-పీలేరు:- దశల వారీగా మద్యపానం నిషేధం చేస్తానని గత ఎన్నికల ప్రచారంలో హామిలిచ్చిన జగన్మోహన్ రెడ్డి మహిళలకు మోసం చేశారని టీడీపీ,బిజెపి, జనసేన నాయకులు విమర్శించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, బిజెపి,జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ జె బ్రాండ్,నాసిరకం మద్యం ద్వారా వచ్చే కోట్ల రూపాయలు లూటీ చేస్తూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు కొనాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డికు ఓటమి తప్పదని అన్నారు.మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమింట్ లను నిషేధిస్తూ,బ్లాక్ మార్కెట్ అమ్మకాలతో నాసిరకం మద్యాన్ని ఏరులై పారిస్తూ, రాష్ట్రంలో ఉన్న. మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తూ మద్యం మాఫియా ఆగడాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని,వచ్చే అక్రమ సంపాదన తాడేపల్లి ప్యాలెస్ చేరుతుందని అన్నారు.జాతీయ, ఆర్ అండ్ బి రహదారుల సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను బే ఖతారుచేస్తూ,మద్యం మీద వచ్చే ఆదాయాన్ని 20ఏళ్లకుతాకట్టు పెట్టారని అన్నారు.ఏపీ బేవరేజస్ కార్పోరేషన్ చేర్మెన్ వాసుదేవరెడ్డి కనుసన్నల్లో రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు కొనసాగు తున్నాయని,ఎన్నికల సమయంలో వైకాపా అభ్యర్థులకు అక్రమంగా సరఫరా చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన నాయకకులు,కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్థులు

- ప్రిన్సిపాల్ ఎ.తారకరామనాయుడు,ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం వెలువరించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.తారక`రామనాయుడు, ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకుగాను కె.యశస్విని -463,ఎస్.సాయి నందిని, ఎస్.అర్బిన్ తాజ్,ఎల్.రూహి జైబా,సుహానాలు సంయుక్తంగా-462 మార్కులు, బైపీసీలో 440 మార్కులకు గాను ఎ.మౌనిక 424 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు.అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకుగాను 983,వి.సాయి మేఘన 981,బైపీసీలో వి.అక్షయ 977 మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు.అదేవిధంగా మొత్తం 74 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. పట్టణంలో వరుసగా మూడు సంవత్సరాలు ఉత్తమ ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని వారు స్పష్టం చేశారు.

ఇంటర్ ఫలితాలలో
ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పీలేరు:- ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం నందు తమ విద్యార్థులు 120 మంది గాను 73 మంది ఉత్తీర్ణత సాధించారని సీనియర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం నందు సోమేశ్వర నాయక్ 965 మార్కులు, సీనియర్ బైపిసి విభాగము నందు లలిత 807 మార్కులు సీనియర్ సిఇసి విభాగం నందు తాసిల్ 863 మార్కులు సీనియర్ హెచ్చీసీలో మొబిన 894,ఎంఎల్టిలో పూజిత 908, మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరములు 174 మందికి 67 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సిఇసి గ్రూప్ విద్యార్థి నాగపుష్ప 440 మార్కులు ఎంఎల్టి గ్రూప్ విద్యార్థిని వర్షిని 455 మా ర్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యా ర్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకట్‌రెడ్డితోపాటు అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో
శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-పీలేరు:- విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో అన్నమయ్య జిల్లా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారని శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ లోకేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం నందు ఎస్ ఎం. కేతన 462 మార్కులు సాధించి పీలేరు పట్టణంలో టాపర్గా నిలిచిందని తెలిపారు. అలాగే బైపిసి విభాగం నందు సారా 420 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా నిలిచిందన్నారు. సీఈసీ 439 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ద్వితీ య సంవత్సరం నందు తమ విద్యార్థులు ఎంపీసీ నందు నబిహా సుల్తానా 972, సి ఇస్ విభాగము నందు ఎర్రమ్మ 950 మార్కులు సాధించి పీలేరు లోని అన్ని జూనియర్ కళాశాల కంటే టాపర్గా నిలిచారని తెలిపారు శ్రీ మేధా జూనియర్ కళాశాల లో చదివిన విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో విజయ డంక మోగిస్తున్నారని లోకేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించి ప్రతిభను చాటిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల సిబ్బంది అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో
శ్రీ విశ్వహిత మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-మదనపల్లి.: విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక శ్రీ విశ్వహిత మాస్టర్ మైండ్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ పి ఉదయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు పి.జోషిత 972 మార్పులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అదేవిధంగా కే హిమజ 965 మార్కులు , ఎం ఇ సి నందు ఎస్ హర్షియా 976 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు తేజశ్రీ 461మార్కులు సాధించి నట్లు తెలిపారు సీఈసీ గ్రూపు నందు శృతిలయ 478మార్కులు సాధించిందన్నారు. మరియు యుక్త 468 మార్కులు సాధించి మదనపల్లి పట్టణంలో తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. ఇంతటి కృషికి కారకులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మిట్స్ కళాశాలకు బెస్ట్‌పెర్మర్ అవార్డు

విశాలాంధ్ర-మదనపల్లి: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువు తున్న విద్యార్థులు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క సైంటిఫిక్ సొసైటీచే నిర్వహించబడిన సమావేశం లో ప్రదర్శించిన పరిశోధన పత్ర పరిశోధనను వివరించినందుకు గాను బెస్ట్ పేర్మర్ అవార్డు ను అందుకున్నట్లు ఆయన అన్నారు.బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న ఇంద్రజ, లిఖిత, మరియు జయంతి లు వర్చ్యువల్ ద్వారా ఏ మల్టీ-బ్యాండ్ సియర్‌పిన్స్‌కి ఆరోహెడ్ ఫ్రాక్టల్ యాంటెన్నా విత్ పై వివరించినందుకు గాను ఈ అవార్డు ను అందుకున్నట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ తదితరులు అభినందనలు తెలియాజేశారు.

బీసీలే టీడీపీకి వెన్నుముక

-10 అంశాలతో బీసీ డిక్లరేషన్

విశాలాంధ్ర- పీలేరు:- బీసీలే టీడీపీ పార్టీకి వెన్నుముక అని టీడీపీ క్రియాశీలక నాయకులు, రాష్ట్ర బీసీ సాధికారత కార్యదర్శి పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీ అంటేనే ఒక భరోసా, బీసీ అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని పేర్కొన్నారు. బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని తెలిపారు.టీడీపీ- జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు. ఈ వైసీపీ పాలనలో బీసీల సంక్షేమం ఒక బూటకం అని పురం రామ్మూర్తి విమర్శించారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-రామసముద్రం: ఇంటర్ ఫెయిల్ కావడం జీర్ణించుకోలేక, ఓ విద్యార్థిని విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామసముద్రం మండలం, ఆర్. నడింపల్లి పంచాయతీ లోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిని మదనపల్లిలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్ చదువుతోంది. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపం చెందింది. విషంతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి విద్యార్థినిని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

.. చట్టసభలకు వెళ్లనివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి) మాట్లాడుతూ వైఎస్ వివేకా నందరెడ్డి మీకు పరిచయం చేయాల్సిన అవసరంలేదని, ఆయన ప్రజల కోసం ఎంతో పరితపించేవారో మీకందరికీ తెలుసన్నారు. మా నాన్న వివేకానందరెడ్డి ఎప్పుడూ ప్రజా సమస్యలను తీర్చేందుకే రాజకీయ జీవితం గడిపారన్నారు. పులివెందుల ప్రాంత ప్రజలంటే ఆయనకు ఎంతో ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరంలేదన్నారు. ప్రజలు కూడా ఎప్పుడూ మాకు అండదండలుగా నిలిచారని, నిత్యం మా వెంటే నిలిచి రాజకీయంగా ప్రోత్సహించారని తెలిపారు. అయితే ఐదేళ్ల క్రితం అన్యాయంగా తమ తండ్రిని గొడ్డలితో క్రూరంగా హత్యచేశారన్నారు. కేవలం రాజకీయంగా ఎదుర్కోలేకనే వైఎస్ అవినాష్‌రెడ్డి మా నాన్నను హత్య చేయించడం జరిగిందని వివరించారు. ప్రజలందరూ ఈ విషయాలను గమనించి వచ్చేనెలలో జరుగబోవు ఎన్నికల్లో అవినాష్‌రెడ్డిని ఓడించాలని, న్యాయాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, నర్రెడ్డి శ్రీప్రకాష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

.. చట్టసభలకు వెళ్లనివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి) కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన హక్కులు, అవకాశాలను రాబట్టడంలో ఘోరంగా విఫలమయ్యా రన్నారు. కనీసం కడప జిల్లా అయినా చేస్తారన్న కడప జిల్లా ప్రజల ఆకాంక్షను కూడా నెరవేర్చలేక పోయా రన్నారు. కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే, చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం తెరిపించలేకపోయారన్నారు. గాలేరు నగరి, తెలుగు గంగ, రాజోలి, పిబిసి ప్రాజెక్టులు, పంట కాలువలు పూర్తి చేసి త్రాగు, సాగునీటినందించడంలో విఫలమయ్యా రన్నారు. కరువు పీడిత ప్రాంతమైన కడప జిల్లాలో సూక్ష్మ నీటి సేద్యపు పరికరాలపై ఇచ్చే రాయితీని కూడా రద్దు చేయడం వల్ల రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయిందన్నారు. జిల్లా అంతా కరువు తాండవిస్తుంటే కరువు మండలాలుగా ప్రకటించలేకపోయారన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా శిలాఫలకాల మీద, శిలాఫలకాలు వేయడం తప్ప ఎక్కడ అభివృద్ధి చేయలేకపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు ఏ ఒక్కటి పూర్తి చేయ లేకపోయారన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను, వివేకానంద రెడ్డి హత్య కేసుపై వైయస్ షర్మిలరెడ్డి ప్రజలకు వివరించడంతో జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకోసమే అడుగడు గునా అడ్డుకుంటూ వేంపల్లి, లింగాలలో జరిగిన న్యాయ యాత్రపై అల్లరి మూకలు దాడులకు ప్రయత్నించారన్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోకపోతే ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకుపోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

..మా పొట్టకొట్టొద్దు !

(మొదటి పేజీ తరువాయి) ఫిబ్రవరి 6 నుంచి వేతనాలు చెల్లించలేదు. ఉపాధి సిబ్బందికీ జీతాలు చెల్లించడం లేదు. కడుపు నింపుకోవడానికి మండుటెండలో పనులు చేస్తున్న వారికి ప్రతి 15రోజులకోసారి చెల్లింపులు చేయాలని చట్టంలో ఉన్నా అమలు కావడం లేదు. గరిష్టంగా రోజువారీ వేతనం రూ.272లుగా నిర్ణయించింది. చెరువులు, కాలువలు, మట్టిరోడ్డు పనులు చేసినవారికి పని ఆధారంగా కొలతలు వేసి చెల్లిస్తున్నారు. పనికి తగ్గ ప్రతిఫలం రావడం లేదు. సౌకర్యాలు లేవని వేతనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా వేతనదారులకు చేసిన పనికి అదనంగా వేసవి భత్యంగా కొంత మొత్తం ఇచ్చేవారు. ఫిబ్రవరి నుంచి మే వరకు చెల్లించాల్సిన అదనపు మొత్తాన్ని నిలిపివేశారు. ఫిబ్రవరిలో 20శాతం, మార్చిలో 25శాతం ఏప్రిల్, మే నెలల్లో 30శాతం చొప్పున చెల్లించేవారు. రెండేళ్లుగా భత్యం ఇవ్వడం లేదని పలువురు వేతనదారులు చెబుతున్నారు. ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు అవస్థలు పడుతున్నారు. అసలే ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. కొద్దిసేపు సేద తీరేందుకు టెంట్లు సైతం ఏర్పాటు చేయడం లేదు. దీంతో సమీప చెట్ల నీడలో సేద తీరాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల వద్ద ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స కోసం మందుల కిట్లు ఇచ్చేవారే లేరు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోదండరాముని కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ఎక్కడా కూడా మోడల్ కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో టిటిడి అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఏప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున.. భారీ భక్తజన సందోహం రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్‌టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బ్యారికేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారామెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, మెడికల్ డిపార్ట్మెంట్ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు.. అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 22వ తేదీన సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 సమయంలో కల్యాణోత్సవం చేస్తున్నందున విద్యుత్ దీపాలంకరణతో పాటు.. అత్యంత పటిష్ట భద్రతా చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా.. ఎక్కడా కూడా రాజకీయ నాయకుల ఫోటోలు బ్యానర్లు, కటౌట్లపై కనిపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం అనుబంధ శాఖల అధికారులతో ఏర్పాట్లకు సంబంధించిన అంశాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తితిదే అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. కల్యాణ వేదిక, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, బద్వేలు ఆర్డీవోలు మధుసూదన్, వెంకట రమణ, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవోల నటేష్ బాబు, కడప డీఎస్పీ షరీఫ్, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డీడీ రాజీవ్ మైఖేల్, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డిఆర్డిఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ, వీరన్న, ఆర్టీవో, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ ప్రధానోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో గల స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్ ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వపు విద్యార్థి ప్రణీత్ గ్రూప్ సీఎండీ మరియు కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ప్రణీత్ నరేంద్ర ఆర్థిక సహాయం తో కళాశాల రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పి.గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు పూర్వ విద్యార్థి ప్రణీత్ నరేంద్ర సేవలు అమూల్యమని అన్నారు. విద్యాభివృద్ధికి, విద్యార్థుల వికాసానికి ఎనలేని సేవ చేస్తున్నారని కొనియాడారు. ప్రతి సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ ఇచ్చేవారని, ఈ ఏడాది అన్ని ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. బ్రాంచీలలో ప్రతిభ చూపిన 60మంది విద్యార్థులకు రూ.5లక్షల విలువ గల మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేయడం అభినందనీయం అన్నారు. అనంతరం 60మంది డిప్లమాలో మొదటి మరియు రెండవ సంత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమ తితో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేశారు. ప్రిన్సిపల్ జగదీశ్వరుడు మాట్లాడుతూ తాను ప్రిన్సిపాల్‌గా జాయిన్ అయినప్పుడు సరైన మౌలిక సదుపాయాలు లేవని అలాంటిది పూర్వ విద్యార్థుల కమిటీ కళాశాలను మరమ్మత్తులు చేపించినందువల్ల కళాశాల ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అనంతరం కళాశాల సిబ్బందిచే మెరిట్ స్కాలర్‌షిప్స్ అందచేసిన ప్రణీత్ నరేంద్రను శాలువా కప్పి ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రణీత్ నరేంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో కూడ ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు తన సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులను ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, మెకానికల్, కంప్యూటర్, ఈసీఈ, ట్రిబల్ ఈ విభాగాధిపతులు, కళాశాల పూర్వ విద్యార్థులు, దాతలు, విద్యారిని విద్యార్థులు పాల్గొన్నారు.

.. గురువే దారిదీపం

(మొదటి పేజీ తరువాయి) చిత్రీకరించారన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కే. వీ.రమణారెడ్డి మాట్లాడుతూ తరుణోపాయం లాంటి ఉత్తమ గ్రంథాలు ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయో గకరమన్నారు. విశిష్ట అతిథిగా విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ పుల్లయ్య తన గ్రంథం లో సుదీర్ఘమైన వేదాంత విషయాలు చర్చించారని, సందర్భానుసారంగా సంస్కృ త శ్లోకాలు, వేమన పద్యాలను పొందు పరిచారన్నారు. గౌరవ అతిథి మద్దంశెట్టి ఓబయ్య తరుణోపాయం లో ఆత్మ తత్వాన్నిధ్యానం యొక్క విశిష్టతను సామా న్యులకు అర్థమయ్యేటట్లు చెప్పారన్నారు. ఆత్మీయ అతిథి డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో ఉండే వారికి ఈ పుస్తకం చాలా ఉపయోగకరం అన్నారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో మోతుకూరు పుల్లయ్యను ఘనంగా సన్మానిం చారు. అనంతరం పుల్లయ్య స్పందిస్తూ నా తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం తో నా మనసుకు తట్టిన అంశాలనే పుస్తకంగా రాశానన్నారు. కార్యక్రమం లో మండల మురళి,టి.గంగయ్య,బాల ఓబులయ్య, జ్యోతి జార్జి పాల్గొన్నారు.

.. నిరంతర నిఘా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) ముమ్మరం చేయాలి. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వివిటి, వివిడి, ఫ్లయింగ్ స్క్వాడ్ లు విస్తృతంగా పర్యటించాలన్నారు. నగదు వస్తువులను సీజ్ చేసేటప్పుడు నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. ఎక్కడైనా అనధికారికంగా రూ 50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తున్నప్పుడు వారి వద్ద నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేకపోతే సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి నివేదించాలన్నారు. ఆ నగదుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో ఎవరిని సంప్రదించా లన్న విషయాన్ని కూడా సంబంధిత వ్యక్తులకు తగిన సమా చారంతోపాటు ఫోన్ నెంబర్లు కూడా ఇవ్వాలని సూచించా రు. సీజ్ చేసుకున్న నగదు వస్తువులపై సంబంధితులు సమర్పించిన ఆధారాలను, పత్రాలను పరిశీలించి మార్గదర్శ కాల మేరకు 24 గంటల్లోగా తగిన నిర్ణయం తీసుకొని పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుతంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎన్నికల కోడ్ వచ్చిన పిదప ఇప్పటి వరకు 767 లైసెన్సుడ్ వెపన్స్ స్వాధీనం చేసుకున్నాం. పోలీస్ శాఖ పరంగా 232 లొకేషన్స్ లోని 398 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తగిన బందోబస్తు చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. జిల్లాకు చేరుకున్న మూడు కేంద్ర కంపెనీ బలగాలతో అన్ని నియోజకవర్గాలలో ఇప్పటికే 104 ఫ్లాగ్ మార్చ్ చేయడం జరిగిందన్నారు. అలాగే 107, 110 సిఆర్పిసి కింద 828 కేసులు నమోదు చేసి 5276 మందిని బైండోవర్ చేసుకోవడం జరిగిందన్నారు. పటిష్టమైన బందోబస్తుతో ఎన్నికల విజయవంతానికి పోలీస్ శాఖ పరంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్, వివిధ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో చోరి



విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రా నికి సమీపం లోని తిమ్మసముద్రం దేవలాల మిట్ట ప్రాం తంలో చంద్రమౌళీ శ్వర స్వామి ఆల యంలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి 8:30 గంట ల సమయంలో చొరబడి హుండీని పగల గొట్టి సుమారు 25వేల నగదుతో పాటు సు లని అపహరిం చినట్లు ఆలయ కమిటీ చైర్మ న్ లగిశెట్టి శివశంకర్ తెలిపారు. ఈ విష యంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలిపారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి పట్టం కట్టాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొర్లకుంట, బయారెడ్డి గారిపల్లె, ఓరంవాండ్లపల్లె, హరిజనవాడ, తలము డిపిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ, వైఎస్ఆర్ సిపి అభ్యర్థులుగా ఎంఎల్ఏ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి గా పి వి మిథున్ రెడ్డి లను ఆదరించి, ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు గడికోట సుదీప్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మెయిద్దీన్ (ఎస్. కె), తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రకటించిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు. ఎంపీసీ గ్రూపు రెండవ సంవత్సరంలో పి.నాగపద్మజ వెయ్యి మార్కు లకు గాను 972, అలాగే మొదటి సంవత్సరంలో ఎస్. శ్రీరామ్ 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించి నట్లు ఆయన వివరించారు. అలాగే బైపీసీ, సీఈసీ, హెచ్ ఈసీ గ్రూపులలో కూడా అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పరీక్షా ఫలితాలలో రెండవ సంవత్సరం నందు 68శాతం మొదటి సంవత్సరంలో 52శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. వచ్చే ఏడాది మరింత మెరుగ్గా ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన తెలిపారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్డీఏ కూటమి తరుపున పోటీ చేస్తున్న పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో శుక్రవారం విస్తృత ప్రచారం తెలుగుదేశం నాయకులు చేశారు. ఈ సందర్భంలో బీటెక్ రవి, ఆయన కుమారుడు రామిరెడ్డి, పార్థసారధి రెడ్డి, మద్దూరు వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో మీ ఓటు హక్కుతో సరైన నాయకులను ఎన్నుకునే అవకాశం వచ్చిందన్నారు.. ఇన్నాళ్ల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలను దోచుకున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలతో, మాయమాటలతో మిమ్మల్ని మోసగిస్తూ ఐదేళ్ల పరిపాలన సాగించారన్నారు. కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో వైయస్ కుటుంబం వారిని ఎన్నుకుంటూ వస్తున్నామని కానీ వారు మనల్ని మోసగించారన్నారు. మరలా మోసగించేందుకు మీ ముందుకు ఓట్లు అడగనికి వస్తున్నారన్నారు. అట్టివారికి ఓట్లు వేయకుండా ఎల్లప్పుడూ మీ సేవలో ఉండే తెలుగుదేశం నాయకులు అవకాశం కల్పించాలని వారు కోరారు.

"వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు" అందచేసిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

విశాలాంధ్ర -కడప : పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యం లో శుక్రవారం ఒక సివిల్, ఏ.ఆర్ విభాగం నుండి ఒకరు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నుండి ఇద్దరిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల నేపథ్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగుమంచి పల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో ఓ వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 9.5 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం లో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ టి. దస్తగిరి (హెచ్.సి 224) ను జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న యాంటీ-రయట్ డ్రిల్ ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ షేక్ ఖలందర్ (ఏ.ఆర్ హెచ్.సి 2465) ను జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల బద్వేల్లో అక్రమంగా తరలిస్తున్న 177 ఫుల్ బాటిళ్ల డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఇంటెలిజెన్స్ వింగ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ వి. ఓబుల్ రెడ్డి, కానిస్టేబుల్ ఎస్. చంద్ర శేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో లో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది ముున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్.పి ఆకాంక్షించారు.

బొజ్జ రోశన్న గెలుపునకు కుంభగిరిలో ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీలోని కోనేటిపల్లి ఎస్సీ కాలని, గంగా నగరం ఎస్సీ కాలనీలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం ఊ పందుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డయ్య, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రచారం చేపట్టారు. మండల అభివృద్ధి యువత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దీపం పథకం కింద గృహినీలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ప్రతి ఏటా పండుగ కానుకలు పునరుద్దరణ చేయటానికి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి బొజ్జ రోశన్న ను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొత్తపి నరసింహ, ఈశ్వర్ రెడ్డి కోడి కుత్తల శివ ,కాసల టైలర్ ఐవారయ్య, గాండ్లపల్లి యూత్ లీడర్ బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. 2019 నుండి అధికారంలో వున్న జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీ వర్గానికి ద్రోహం తప్పితే ఎటువంటి మేలు చెయ్యలేదు. 2014 నుండి 2019 వరకు భారతీయ జనతా పార్టీతో కలిసి అధికారంలో వున్నా కూడా ముస్లింల కోసం దుల్హన్ పథకం కింద అమ్మాయికి రూ. 50,000, ప్రతి రంజాన్ పండుగకి రంజాన్ తోఫా, సంక్రాంతి పండుగకి సంక్రాంతి కానుక, 2 లక్షల రూపాయల సబ్సీడీ లోన్లు, కమలాపురం నియోజకవర్గములో హజ్ హౌస్, కర్నూల్ లో ఉర్దూ యూనివర్సిటీ, విదేశీ విద్యకు రూ. 15,00,000 (15 లక్షల రూపాయలు), ఇమాం మౌజాములకు దేశములోనే మొట్ట మొదటి సారిగా జీతాలు ఇవ్వడం, ప్రతి సంవత్సరం మస్జిద్ మరియు కబరస్తాన్ మరమరమ్మతుల కోసం రూ. 10,000 ఇచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలను అనేక విధాలుగా ఆదుకున్నారు మరి జగన్ మోహన్ రెడ్డి ఏం చేసారో అని ప్రశ్నించారు వైస్సార్సీపీ నాయకులు కానీ, వైస్సార్సీపీకి సపోర్ట్ చేస్తున్న ముస్లిం మైనారిటీ పెద్దలు కానీ చెప్పగలరా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శిరిగిరెడ్డి రాఘవరెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, బీసీ నాయకుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి మేలు జరిగి ఉంటే నాకు ఓటు వేయండి

రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

విశాలాంధ్ర - సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సుండుపల్లె మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,తోపాటు మండల నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని సుండుపల్లె పంచాయతీ సాదు కోన్రెడ్డి గారిపల్లె, కొత్త వడ్డేపల్లె, రవీంద్ర రెడ్డి నగర్, చికిటపల్లె, ఎగువ గుల్లవండ్లపల్లె, పోసిమవండ్లపల్లె,లల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న వల్ల మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే నాకు ఓటు వేయండి రాష్ట్రం మరింత అభివృద్ధి సంక్షేమం జరగాలంటే మళ్ళీ జగనన్నను సీఎంగా చేసుకోవాలని అన్నారు.రాష్ట్రము లో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పెన్షన్లు, అభివృద్ధి పథకాలు ఇంటింటికీ చేరాలన్నా.మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు నెరవేరాలంటే.మళ్ళీ మనం జగనన్నను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి రాజంపేట ఎంపీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీని ఇచ్చి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షురాలు యర్రపురెడ్డి అజంతా రాణి,సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

నేటి షర్మిల సభను విజయవంతం చేయండి: నజీర్ అహ్మద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీసీసీ అధ్యక్షురాలు, కడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షర్మిలా నేడు సాయంత్రం 6గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారని ఈ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ శుక్రవారం ఇండియా కూటమికి సంబంధించిన సీపీఐ నాయకులు రామయ్య, సుబ్బరాయుడు, ఏపీజే సలీంలతో పాటు విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలతో సభ విజయవంతంకై సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం నజీర్ అహ్మద్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. కావున అందరూ వన్ టౌన్ సర్కిల్కు చేరుకోవాలని ఆ తర్వాత గాంధీ రోడ్డు మీదుగా టీబీ రోడ్డు, రాజీవ్ సర్కిల్, శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ , అనంతరం శివాలయం సర్కిల్లో షర్మిల పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు.

974 మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలో ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో మొదటిలో ఆదర్శ పాఠశాలలో మండల టాపరుగా ఇంటర్ సెకండ్ ఇయర్ లో మండల టాపర్గా ఏపీ మోడల్ కళాశాల విద్యార్థి కార్తీక్ సాయి ఎంపీసీలో 1000.కి 974 మార్కులు సాధించగా. రెండవ టాపర్గా బైపీసీలో ఎస్ కదిరున్ 1000కి 939 మార్కులు సాధించి టాపర్గా నిలిచారు .రామాపురంలో ఫస్ట్ ఇయర్ లో 214 మంది పరీక్షలు రాయిగా అందులో 83 మంది పాసయ్యారు. 131 మంది ఫెయిలయ్యారు. సెకండ్ ఇయర్ లో 167 మంది పరీక్షలు రాయిగా 68 పాస్ 99 మంది ఫెయిలయ్యారు. కళాశాల వారిగా ఏపీ మోడల్ కళాశాలలో ఫస్ట్ ఇయర్లో 68 పరీక్ష రాయిగా 41 మంది పాస య్యారు. సెకండియర్ లో 61 గాను 40 మంది పాసయ్యా రు. కస్తూర్బా బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 31 గాని 25 మంది పాసయ్యారు. రెండో సంవత్సరంలో 21 మందికి గాని 19 మంది పాసయ్యారు. ఏపీ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 32 మంది పరీక్షలు రాయిగా 17 మంది పాసయ్యారు. సెకండ్ ఇయర్లో 17 మంది పరీక్ష రాయగా 9 మంది పాసయ్యారు.